


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు 10


## వయోవృద్ధులకు

# ప్రత్యేకమైన చట్టం అవసరం

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వృద్ధులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి : ప్రొఫెసర్ కోదండరాం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : వృద్ధులకు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టాన్ని దేశవ్యాప్తంగా తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ 9వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్ర కుమార్ , మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , ప్రొఫెసర్ మసన చెన్నప్ప తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. వయోవృద్ధుల సహజ కార్యకలాపాలు ఎంతో విలువైనవని, వారి జ్ఞానం, క్రమశిక్షణతో పాటు అపారమైన జీవిత అనుభవం ఉంటాయని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లు ఎప్పుడూ భారం కాదని వారి అను భవం నేటి యువతకు ప్రత్యేకమైన పాఠమని తెలిపారు . వృద్ధాప్యంలో పిల్లలే తమ తల్లిద ండ్రులను పోషించాలనే 2007లో ప్రత్యేక చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.

మిగతా 2లో




# బస్తీ సమస్యలు...!!



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ స్లం బస్తీ వాసులు ఎదుర్కొంటున్న మంచినీరు మరియు డ్రైనేజ్ సమస్యపై బస్తి వాసులు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ కి వినతి పత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన శాసనసభ్యులు జలమండలి అధికారుల పిలిపించి వెంటనే సమస్యలను పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ యస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్ ముచ్చ కుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, రవి శంకర్ గుప్తా, ముచ కుర్తి పద్మ, కుమా రస్వామి, జలమండలి అధికారులు డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, బస్తి వాసులు జాల సురేష్, సుబ్బారావు, యాద గిరి, శివ, సత్తెమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



## ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రతీ రోజు ఎమ్మెల్యే తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అందుబాటులో ఉంటూ, జల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గురువారం ప్రజలు రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై తమ వినతిపత్రాలను ఎమ్మెల్యేకి అందజే శారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో తక్షణమే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవస రమైన చర్యలు తీసుకో వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే నా బాధ్యత అని అన్నారు. ప్రజల కోసం ఎప్పుడూ అందు బాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ఆదుకోవడమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లక్ష్యం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ఫీజు భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ ప్రిన్సిపల్ జయలక్ష్మికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయలక్ష్మి మాట్లాడుతూ కిషన్ రడెడ్డి తన సొంత జీతం డబ్బులతో విద్యార్థులకు ఫీజు రుసుం చెల్లించడం ఎంతో ఆనందకరమని, పేదల పట్ల ఆయనకు ఉన్న ఆదరాభిమానాలు నిజంగా మనందరం హర్షించాలని అన్నారు. సీతాఫలమండి స్కూలు నిర్మించడం కోసం రాష్ట్ర ప్రభుత్వము త్వరగా నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయాలని దానికి కిషన్ రెడ్డి సహకరించాలని మనవి చేశారు. ముఖ్య అతిథి భరత్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారిని మంచి మార్గంలో మంచి చదువులో ప్రోత్సహించాలని కిషన్ రెడ్డి మంచి ఉద్దేశమని భరత్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులతో పాటు విద్యార్థి విద్యార్థినులు, మరియు కంటెస్టెడ్ బీజేపీ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, రవిప్రసాద్ గౌడ్, అంబాల రాజేశ్వరరావు, ఆదర్శ ముదిరాజ్, వీరన్న, భాస్కర్ గిరి, మేకల కీర్తి హర్ష కిరణ్, సతీష రాజ్, అయ్యప్ప రెడ్డి, దిలీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ బృందావన్ కాలనీలో కన్య స్వామి శివ వారి బృందం ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఓల్డ్ బోయి న్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గురు స్వామి, సునీల్ కన్య స్వామి, సత్యనా రాయణ రాజు, వీరేష్ ముదిరాజ్, డీజే సాయి ముదిరాజ్, ప్రసాద్ హబీబ్, రాజా, అయ్యప్ప స్వాములు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు ప్రత్యేకమైన చట్టం అవసరం

**మొదటి పేజీ తరువాయి :** నేడు పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకోలేక వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . వృద్ధుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. వైద్యంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల వృద్ధులు 80 సంవత్సరాల వరకు ఆరోగ్యంగా జీవిస్తున్నారని వివరించారు. వృద్ధులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వయోవృద్ధులకు ప్రత్యేకమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రొఫెసర్ మసన చెన్నప్ప మాట్లాడుతూ.. వృద్ధుల కోసం సంక్షేమ శాఖను ఏర్పాటు చేసి సంక్షేమ నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వివిధ రంగాలలో సేవనందిస్తున్న వృద్ధులకు సేవ రత్న అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, పిఎస్ఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## 20 దేశాల 600కు పైగా సంస్థలతో 46,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బెంగళూరులో ఫార్మింగ్ మహోత్సవం




ఖైరతాబాద్ మెజార్ న్యూస్: బెంగళూరులో 2026కు ప్రపంచ పరిశ్రమ దిగ్గజాల రాబోవు రద్దీ బెంగళూరు, జనవరి 21 నుంచి 25 వరకు జరుగనున్న ఐఎం టిఇఎక్స్ ఫార్మింగ్ 2026కు ఆసియా అంతటా నుంచి విశాలమైన స్పందన లభిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లోహ రూపకల్పన మరియు ఆధునిక తయారీ సాంకేతిక ప్రదర్శనగా ఏర్పాటైన ఈ మహోత్సవానికి 20 దేశాల నుంచి 600కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయి. 46,000 చదరపు మీటర్ల విస్తీర్ణంతో నలుగు భారీ ప్రదర్శనా మండపాలలో అత్యాధునిక యంత్రాలు, పరిశ్రమకు సంబంధించిన నూతన పరిష్కారాలు, తయారీ రంగంలోని భవిష్యత్ దిశను సూచించే సాంకేతికతలు ప్రదర్శించబోతున్నారు. యంత్ర పరికరాల తయారీ రంగంలో భారతదేశానికి ప్రతిష్టాత్మక వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాన్ని ఐఎం టిఎంఏ నిర్వహిస్తోంది. ప్రధాన ప్రదర్శనతో పాటు పలు ఉప ప్రదర్శనలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. టూల్‌టెక్ విభాగంలో యంత్ర భాగాలు, కొలత సాంకేతికతలు, రూపరేఖ పరికరాలు, అచ్చు తయారీ విధానాలు, టూలింగ్ పరిశ్రమలో వస్తున్న మార్పులు విస్తృతంగా చూపించబడతాయి. డిజిటల్ తయారీ విభాగంలో ఆధునిక తయారీ ప్రపంచాన్ని మార్చుతున్న అదనపు తయారీ పరిష్కారాలు, పరిశ్రమ నాలుగు దశ సాంకేతికతలు ప్రత్యక్షంగా ప్రదర్శించబడతాయి. వెల్డ్ ఎక్స్పోలో తాజా వెల్డింగ్ పద్ధతులు, ఆటోమేషన్ సాంకేతికతలు పరిశ్రమ నిపుణులకు పరిచయం చేయబడతాయి. మోల్డెక్స్ ఇండియా మరియు ఫాస్టెనెక్స్ ఇండియా విభాగాల్లో మోల్డింగ్, బిగింపు పరికరాలు, పరిశ్రమలోమైన సాంకేతికతలను సందర్శకులు ప్రత్యక్షంగా చూడవచ్చు. ఇవే కాకుండా రూపకల్పన రంగంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులపై చర్చించే అంతర్జాతీయ రూపకల్పన సాంకేతిక సదస్సు జనవరి 22 , 23 తేదీలలో జరుగుతుంది. పరిశోధన సంస్థలు తమ పరిశోధనలను పరిశ్రమ ముందు ఉంచేందుకు %ఊా% అకాడెమియా వేదికను సిద్ధం చేశారు. యువ ఇంజనీర్లలో తయారీ రంగంపై అవగాహన పెంపొందించేందుకు జాగృతి యువత కార్యక్రమంను కూడా నిర్వహిస్తున్నారు. ఈ సారి జర్మనీ, ఇటలీ, జపాన్, తైవాన్ దేశాల నుండి భారీ స్థాయిలో భాగస్వామ్యం ఉండటం ప్రత్యేక ఆకర్షణ. ఆటోమొబైల్, వైమానిక, రక్షణ, వైద్య పరికరాలు, విద్యుత్, రైల్వే, నిర్మాణ పరికరాలు, భారీవ్యవసాయ యంత్రాలు, మూలధన పరికరాలు వంటి అనేక రంగాల నుంచి వేలాది మంది నిపుణులు హాజరయ్యే అవకాశం ఉంది. బెంగళూరులో జరిగే ఈ భారీ అంతర్జాతీయ వేదిక భారతదేశ తయారీ రంగానికి కొత్త దిశను చూపిస్తుందనే అంచనా పరిశ్రమ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణాలో ఫోర్ట్ వరంగల్ చేరిన ఓయాసిస్ జనని యాత్ర

- తెలంగాణ సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి మరో ముందడుగు

- ఉచిత కన్సల్టేషన్లు, ఉచిత ఫెర్టిలిటీ పరీక్షలు, శాస్త్రాధారిత మార్గదర్శకాన్ని నేరుగా ప్రజలకు అందించే దేశవ్యాప్త ఉద్యమం.



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ I, ఈ, III ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్లనుంది.డా. దుర్గా జి. రావు, మెడికల్ డైరెక్టర్ %ంఒ% కో–ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారుశ్రీ పుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి దంపతి సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారుడా. కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ %ంఒ% ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు. ఓయాసిస్ ఫర్టిలిటీ గురించి:2009లో స్థాపించబడిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో అగ్రగామి రీప్రొడక్టివ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్. శాస్త్రీయ నైపుణ్యం, నైతిక వైద్యపద్ధతులు, అత్యున్నత %×ఎఖీ% విజయశాతాలతో ప్రసిద్ధి చెందిన ఓయాసిస్, ఇన్నాళ్లుగా అనేక కుటుంబాలకు ఆరోగ్యకరమైన బిడ్డలను అందించింది. పురుషులు మరియు మహిళల కోసం ఐవీఎఫ్, ఐయూఐ , %×జూ×%, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి విస్తృత సేవలను ఆధునిక ల్యాబ్ టెక్నాలజీ, వ్యక్తిగత సంరక్షణ, సంపూర్ణ వెల్‌నెస్ సహకారంతో అందిస్తోంది.

# రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు పరిశీలించిన కార్పొరేటర్!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ వ్యాప్తంగా ఇటీవల రూ: 21 లక్షల జీహెచ్ఎంసీ నిధుల మంజూరుతో చేపట్టిన నూతన సి సి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులలో భాగంగా, బుధవారం చిక్కడపల్లి,వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రాత్రి వేళలో మొదలైన రోడ్డు ప్యాచ్ వర్క్ ను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అర్ధరాత్రి 11బీ30 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా అక్కడికి చేరుకొని, సి సి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. అక్కడే వున్న జీ హెచ్ ఎం సీ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అబ్దుల్ సలామ్ తో కార్పొరేటర్ మాట్లాడుతూ,అర్ధరాత్రి సమయంలో కాంట్రాక్టర్ తో పాటు వుండి పనులను జరిపిస్తున్నందుకు ఎఈ నీ అభినందించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో వుండడమే కాకుండా,డివిజన్ లో జరిగే అభివృద్ధి పనులను పటిష్టంగా జరిగేందుకు సమయంతో పనిలేకుండా అర్ధరాత్రి కూడా పనులను తనిఖీలు చేసేందుకు కార్పొరేటర్ గా ముందుంటానని అన్నారు. అర్ధరాత్రి కార్పొరేటర్ గారిని చూసిన



పలువురు స్థానికులు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ గారికి వున్న ఆసక్తి పై హర్షం వ్యక్తం చేశారు. పర్యవేక్షణలో కార్పొరేటర్ తో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ .వినయ్ కుమార్ , బి జె వై ఎం నాయకులు జి.అరుణ్ కుమార్,జ్ఞానేశ్వర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలి

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరును మార్చుకొవాలని బిఆర్ఎస్ నాయకులు బొమ్ము ఉపేం ద్రనాధ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన లేకుండా వారి స్వార్ధానికి భూముల ధరలను పెంచుకోవడం కోసం ఒక అనాలోచిత నిర్ణయాన్ని తీసుకొవడం జరిగిందని అన్నారు. మణికొండ మున్సిపల్ ఏర్పాటు అయిన తరువాత 5 సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్న 25శాతం మాత్రమే డ్రైనేజి వ్యవస్థ, రోడ్లు నిర్మాణం జరిగాయని 75శాతం సరైన వసతులు లేకపోవడంవలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ ఉంటే ఇంకొ 15 సంవత్సరాలు మణికొండ మున్సిపల్ ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ఉన్నట్లుండి కార్పొరేషన్‌లో విలీనం చేయడం వలన అభివృద్ధి కుంటుబడుతుందన్నారు.

# నిషా వరిందాని ఇక లేరు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నిషా వరిందాని(60).భగవాన్ జులేలాల్(సింది) భక్తురాలు మోహన్ లాల్ నిషా భర్త.న్యూ మీర్జాల్ గూడా-మల్కాజ్గిరి ( సాయి అపార్ట్మెంట్)లో సుదీర్ఘకాలంగా నివాసం ఉంరున్నారు.గురువారం ఉదయం 11గంటలకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడం తో ఆమె మృతి చెందారు. సింధీ సామాజికవర్గం శోకసంద్రంలో మునిగిపోయారు!!

# పురస్కారం!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పద్య నాటిక కళాకారిణి సమాజ సేవకురాలు డా. పద్మావతి బెస్ట్ అవార్డు అందుకున్నారు.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా త్యాగరాయ గానసభలో పద్మావతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని సామ రమణారెడ్డి ని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి చంపాపేట్ డివిజన్ టిడిపి మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# నట్స్‌తో చేసిన కుకీలను విడుదల చేసిన సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్

హైదరాబాద్, మేజర్న్యూస్: సన్‌ఫీస్ట్ వారి సరికొత్త ఆఫరింగ్‌గా మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్ కుకీలు నిలుస్తాయని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్లు కన్ఫెక్షన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కవితా చతుర్వేది అన్నారు.ఈ విడుదలతో,ఈ బ్రాండ్ వినియోగదారులను నెయ్యిలో వేయించిన నట్స్ కుకీల యొక్క అద్వితీయమైన రుచిని తిరిగి కనుగొనమని ఆహ్వానిస్తుందన్నారు. ఇందులో జీడిపప్పులు మాత్రమే కాకుండా బాదం కూడా ఉంటుంది, అమ్మ ఇష్టపడే విధంగా తయారు చేయబడింది.

తరతరాలుగా, తల్లులు ఒక సాధారణ సత్యాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకున్నారు. నెయ్యిలో గింజలను వేయించడం వల్ల రుచి కంటే లోతైనది బయటపడుతుంది. ఇది ఒక ఆత్మీయమైన, ఆకర్షించే సువాసనను విడుదల చేస్తుంది. అది తాకిన ప్రతిదానిలోనూ పూర్తి రుచిని బయటకు తెస్తుంది. ఈ బంగారు నెయ్యి సువాసనను వేయించిన గింజల క్రంచ్‌తో కలిపి, ఈ కుకీ నోటిలో కరిగిపోయే అనుభవాన్ని, ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు."నెయ్యిలో గింజలను వేయించడం అనేది భారతీయ వంటలలో అత్యంత విలువైన ఆచారాలలో ఒకటి. అమ్మలు చేసిన విధంగా నెయ్యిలో వేయించిన గింజలను ఉపయోగించి మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్‌తో మేము ఆ




సిగ్నేచర్ నోస్టాల్జియాను కుకీలో తిరిగి సృష్టించాలనుకున్నాము అని చెప్పారు. బిస్కెట్ కొరికిన ప్రతిసారి ఆ సుపరిచితమైన ఆత్మీయత, సౌకర్యాన్ని గుర్తుకు తెచ్చే రీతిలో రూపొందించబడింది" అని అన్నారు. ఈ భారతదేశ వ్యాప్త విడుదలకు ఓగిల్వీ రూపొందించిన కొత్త టీవీసీ మద్దతు ఇస్తోంది. ఈ ప్రకటన ప్రచారం, ఈ భావోద్వేగాన్ని సున్నితమైన, జీవితపు అద్వితీయమైన క్షణం ద్వారా సజీవంగా తీసుకువస్తుందని కొత్త చిత్రం గురించి ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ తెలిపారు.

# దుప్పట్లు-వస్త్రాలు పంపిణీ. .!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి,అయ్యప్ప దీక్షలో ఉన్నా స్వాములకు దుప్పట్లు,నూతన వస్త్రాలను అందించారు.తమ సంస్థ ద్వార స్వాములకు నూతన వస్త్రాలను గత కొన్ని సంవత్సరాలుగా అందిస్తున్నట్లు తెలిపారు.భగవత్ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తామని,స్వామి సేవలో ఇది కూడా ఒక భాగమేనని ,ఆ భగవంతుని కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని,ముందు తరాల వారికి కూడా భగవంతుని యొక్క గొప్పతనం తెలియచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శైలజ,విశాల్(బెంగుళూరు)పాల్గొన్నారు.:



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM CHIEF JUDICIAL MAGISTRATE, AT: MALKAJGIRI**
**O.S. NO. 870 OF 2025**

**BETWEEN:**

1. Smt. Purnima Patnaik W/o. Late Surendra Patnaik, Aged about: 74 years, Occ: House Wife, R/o. C-506, Saket Pranam, Saket, Kapra, Secunderabad, 500062.
2. Sandeepa Bal W/O Ranjan Kumar Bal, Aged 51 years, Occupation: Housewife, R/O D-1103, Prateek Laurel, Sector 120, Gautam Budh Nagar, UP 201301.
   **Represented By Her GPA Holder**
   Smt. Purnima Patnaik W/o. Late Surendra Patnaik, Aged about: 74 years, Occ: House Wife,R/o. C-506, Saket Pranam, Saket, Kapra, Secunderabad, 500062.
3. Soumeet Patnaik S/O Late Surendra Patnaik, Aged 50 years, Occupation: Central Government Employee, H.No.2 Usman Road, Lucknow Cantt, UP 226002.
   **Represented By His GPA Holder**
   Smt. Purnima Patnaik W/o. Late Surendra Patnaik, Aged about: 74 years, Occ: House Wife, R/o. C-506, Saket Pranam, Saket, Kapra, Secunderabad, 500062.
4. Mrs. Swosty Patnaik W/O Vijay Kumar Ivaturi, Aged 46 years, Occupation: Software Employee, R/o. H-1106, Aparna Cyberlife, Nallagandla,Hyderabad500019.

**.....PLAINTIFFS**

**A N D**

1. The Tahsildhar, Kapra Mandal, Mandal Revenue Officer,Telangana Sate- 500094.
**2. All Concerned**

**....DEFENDANTS**

My Clients i.e. Plaintiff No.1 to 4 are the Legal Heirs of Late Surendra Patnaik S/o Late Balaram Patnaik have filed the above Suit before the above Hon'ble Court seeking Orders to declare that the Plaintiffs are Legal Heirs of Late Late Surendra Patnaik S/o Late Balaram Patnaik to mentioned Property ofi.e All that the Semi-Finished Flat No. 506, (Flat No. 507 as per Saket Master Plan) (Under Construction) with a built up area of 1127 Sft., including common areas together with car parking, in the building "SAKET PRANAAM" COMPLEX-C BLOCK", together with an undivided share of land admeasuring 50 Sq Yards or 41.80 SqMtrs., (Out of 17314 Sq Yards), situated in Survey Nos. 115,118,134 131(P), 132(P), 137(P) & 138 (P), Saket Nagar, Block No.1 covered under GHMC, Kapra Circle, Keesara Mandal, Ranga Reddy District and bounded as follows: **COMPLEX BOUNDARIES** North: Sy Nos. 119 & 133, South: Sy Nos. 116,117,135 & 136, East: Road, West: SY Nos. 110,114 & 113, **FLAT BOUNDARIES:** North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky, West: Corridor, through Register Sale Deed Document No. 66 OF 2015 on 28th day of October 2014 at Joint Sub-Registrar Kapra. The above said suit is Posted to 30-12-2025, you are anybody, if have any objections to the said Suit filed by the Plaintiffs stated above, are hereby directed to appear Personally or through your Counsel on 30-12-2025, at 10:30 AM before the above Hon'ble Court failing which to appear on the aforementioned date the matter would be decided SET EXPARTE.

**(BY ORDER OF THEHON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM CHIEF JUDICIAL MAGISTRATE AT: MALKAJGIRI)**

Sd/- **M. MOHAN BUJJI,**
Advocate
Counsel for PlaintiffsShop No. G-11, Aditya Arcade, Picket, Sec-bad - 500015
**(M) 9440753426.**

**IN THE COURT OF THE HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT UPPAL, AT L.B.NAGAR**
O.S.No. 1373 of 2025

Between:-
1. B.Krishna Mohan, s/o. Late Bendapudi Bhanji Rao, Aged about 61 yeas, Occ: Retd.Employee, R/o.H.No.3-43-146/1, Krishnapuri Colony,West Marredpally, Hyderabad - 026
2.Smt. Bendapudi Nagamani, W/o. L. Venkata Satyanarayana Rao, D/o. Late Bendapudi Bhanji Rao, Aged about 74 years, Occ: Household, R/o. H.No.3-2-341, Plot No.5, SBH Colony, Venture-2, SBH Bank, L.B. Nagar, Saroornagar, R.R.Dist.
3. Smt.P.NagaLeela, W/o. P.Sundara Nagarajan, D/o.LateBendapudiBhanji Rao, Aged about 65 years, Occ: Household, R/o. Plot No.24, Vaishnavi Nagar, Chowdariguda, Korremula, Ghatkesar Mandal, M.M.District
4. B.N.UmaRani, w/o. Late B.Bhanji Rao, Aged about 65 years, Occ: Household, R/o.Plot No.24, Vaishnavi Nagar, Chowdariguda Korremula, Ghatkesar Mandal, M.M.District
..Plaintiffs

And

1. The Tahsildar, Ghatkesar Mandal, M.M. District, at Ghatkesar
2.All Concerned ..Defendants

To
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs- and Successors of Late Smt. Bendapudi Rajeswari, w/o. Late B.Bhanji Rao @ BendapuriBhanji Rao @ B.Bhanoji Rao, who died on 12-05-2021 in respect of the Suit Schedule Property and the suit is stands posted to 08/01/2026. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 08/01/2026 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of the Land bearing Open Plot No.7, admeasuring 167 Sq.yards or 140 Sq.mtrs, in Sy.No.852/Part, situated at KORREMULA Village, Chowdariguda Gram Panchayath, GhatkesarMandal, Medchal-Malkajgiri District and bounded by:NORTH :: Plot No.6, SOUTH:: Plot No.8, EAST :: Plot No.3, WEST::30' wide Road

(BY ORDER OF COURT)

Sd/- **(M.RAMAKRISHNA), (M.CHETAN)**
Advocates, Hyd. Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE HON'BLEI ADDL.JUNIORCIVIL JUDGE. R.R. DISTRICT.AT: HAYATHNAGAR.**
O.S.NO. 1056OF 2025.

Between:
Adusumalli Gopala Krishnasastry …Plaintiff

AND

Durga Nageswara Sarma Adusumalli &others …Defendants

To,
All Concerned … Defendant No.7

Please take notice that the Plaintiff had filed the above suit against you and others, to declare themas the legal heirs of deceasedAdusumalli Bala Krishna Murthy.The above suit is posted to 05-01-2026. You are hereby summoned to appear before the Hon'ble Court on 05-01-2026, at about 10.30 A.M. either in person or through an Advocate,failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of Plot No.46, in Sy.Nos.568, 569 & 576, admeasuring 333 Sq.yds., or 278.42 Sq.mtrs., situated at Pedda Amberpet Village, erstwhile Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Mandal, previously under Pedda Amberpet Nagarapanchayath, presently under Pedda Amberpet Municipality, Ranga Reddy District and bounded by: NORTH : Plot No.47, SOUTH: Plot No.45,EAST: 30' wide Road, WEST : Plot No.55

(BY ORDER OF THE COURT)

Hayathnagar.
Dt:11-12-2025
M/s.**HEMANTH PRAVEEN KUMAR**
Advocate& Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

# మల్కాజిగిరిలో...ఏ ప్రాతిపదికన డివిజన్ విభజించారో అధికారులు సమాధానం చెప్పాలి

**-45 వేల ఓటర్లు ఉన్న డివిజన్లను రెండుగా చేశారు. 56 వేల ఓటర్లున్న మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విభజించ లేదు -అధికారులను నిలదీసిన మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ డివిజన్ ల పునర్విభజనలో ముందు చూపు లేకుండా అధికారులు తమ ఇష్టం వచ్చిన ట్లుగా ఎందుకు విభజించారని ఏ ప్రాతిపది కన నూతనంగా డివిజన్ లు విభజించారని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్ అధికారులను నిలదీశారు. గురువారం ఆమె, మౌలాలి డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులతో మల్కాజ్గిరి మున్సిపల్ ఆఫీస్ కు తరలి వెళ్లారు. ఇక్కడ డిప్యూటీ కమిషనర్ సుల్తానా బేగం ను కలిసి డివిజన్ ల పునర్విభజనపై టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు. మల్కాజిగిరిలోని 9 డివిజన్లను 16 డివిజన్లుగా చేశారు. అది ఓటరు జాబిత ఆధారంగా చేశారా..? .లేక ప్రాంత పాతికగా చేశారా అనేది ప్రజలకు అర్థం అయ్యేలా వివరణ ఇవ్వాలని కోరారు. మల్కాజిగిరిలో కేవలం 45 వేల ఓటర్లు ఉన్న ప్రాంతాల డివిజన్లను రెండుగా చేశారు. కానీ మౌలాలి 56 వేల ఓటర్లు కలిగిన మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు వదిలేశారని, ఇందులో ఉన్న రాజకీయ మత లబు ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు తెలంగాణ పాలిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా చెబుతున్నారు మా దగ్గర ఖజానాలో చిల్లిగవ్వ లేదు అని. జీహెచ్ఎంసి ఆఫీస్ నుండి చాలీచాలని నిధులు విడుదల అవ దంతో భాగ్యనగరం మొత్తం అభివృద్ధి చేయా లంటే అటు అధికారులకు, ఇటు కార్పొరేట ర్లకు, ఎంతో ఇబ్బంది కలుగుతుంది. అయిన ప్పటికీ ప్రజలు ఓపికగా ఉన్నారు. గతంలో పది సంవత్సరాలు పాలిం చిన నాయకుడు ఎవరి మాట వినకుండా, ఎవరిని అడగకుం డా తన ఇష్టానుసారంగా నియంతలా పరిపా లన చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎగిరెగిరి పాలిస్తున్నారు. మరి ఎక్కడ దాకా ఎగురుతారో ఎప్పటిదాకా ఎగురుతారో..? ప్రజల సహనంతో సాహసం చేయకూడదని ఆమె హితవు పలికారు

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సుద్ధపల్లి సమగ్రాభివృద్ధి

మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 11): సుద్ధపల్లి గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సాధ్యమవుతుందని సుద్ధపల్లి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ గజ్జ స్వాతిసత్యం గౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం మొదలు ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే సుద్ధపల్లి గ్రామపంచాయతి అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 17న జరిగే గ్రామపంచాయతి ఎన్నికల్లో ప్రజలంతా ఉంగరం గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ గురువారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

**IN THE COURT OF THE HON'BLEI ADDL.JUNIORCIVIL JUDGE. R.R. DISTRICT.AT: HAYATHNAGAR.**
O.S.NO. 1062OF 2025.

Between:
Sama Jagan Reddy & others …Plaintiff

AND

The Tahsildar Abdullapurmet & othersR …Defendants

To,
All Concerned … Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare themas the legal heirs of deceased S.Sarojini. The above suit is posted to 05-01-2026. You are hereby summoned to appear before the Hon'ble Court on 05-01-2026, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

ALL THAT PIECE AND PARCEL of the Open Land bearing Plot No.50, admeasuring an area of 325 Sq. Yards, or 271.73 Sq.Mtrs., in Sy. No.78/A, AA, situated at Munuganoor Village, erstwhile Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, and bounded by:- NORTH :: Owners Land, SOUTH :: Plots No.1 & 2, EAST :: Neigh. Land WEST :: 30' Wide Road

(BY ORDER OF THE COURT)

Hayathnagar.
Dt:11-12-2025
M/s. **HEMANTH PRAVEEN KUMAR**
Advocate& Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CUM V ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, RANGAREDDY DISTRICT, AT: KUKATPALLY**
S.O.P. NO. 16 OF 2025

Between:
Mrs. Jayavani Shyamsundar and others …Petitioner

AND

Microsoft Corporation (India) Pvt. Ltd. and another ….Respondents

To,
All Concerned,

Please take notice that the petitioners have a filed a petition under Section 372 of the Indian Succession Act, 1925 against the respondents herein, seeking succession of 275.575 shares of Microsoft Corporation listed in NASDAQ (United States of America stock exchange)held in the name of Late Shyamsundar Chandrasekaran (shares are particularly described in the Schedule hereto), bearing Participant no. I00762480 and Fidelity Investments Account No. #Z79-599752. It is stated that the Hon'ble Court on 21.11.2025, had directed the petitioners to issue a paper publication to all concerned in respect of any objections that may arise. It is therefore requested that any individual, corporate or any other person who has any claim, right, interest or objection of any kind, regarding the issuance of succession of the Schedule Property in the name of Mrs. Jayavani Shyamsundar, Rishi Shyamsindar, Rohan Shyamsundar and Mrs. Savithri Chandra sekaran and wishes to oppose the petition, may appear in person or through your counsel on 09.01.2026 at 10:30 A.M before the Hon'ble Senior Civil Judge cum V Additional Chief Judicial Magistrate First Class, Rangareddy, at Kukatpally, failing which the objections or claims will be deemed to have been waived or abandoned and the case will be decided in your absence.

SCHEDULE PROPERTY/SHARES

ACCOUNT NUMBER: Participant no. I00762480, Account No. #Z79-599752
DESCRIPTION: Microsoft Corporation, (NASDAQ). QTY.275.575

**NAREN SAI C.** Advocate
Office at: 3rd Floor, Iktara, Plot Nos. 10 & 11, Kavuri Hills, Guttalabegumpet, Hyderabad - 500 033

# అచ్చ తెలుగు ఉచ్చారణకు మార్గనిర్దేశకం





వనస్థలిపురం,మేజర్న్యూస్ః తిరుపతి వేంకట కవులు రచించిన శ్రీ కృష్ణ రాయభారము నాటకం అచ్చతెలుగు పద్యాలతో కూడి ఆ తరువాత వచ్చిన కావ్యాలకు కూడా ఒక మార్గనిర్దేశకం చూపించిందని సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు అన్నారు. గత బుధవారం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల సందర్భంగా శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి హైదరాబాద్ అలకాపురి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ రాయభారం నాటికలోని మయసభ, శయన సభ దృశ్యాలను ప్రదర్శించగా తదుపరి జరిగిన సభలో పొత్తూరి సుబ్బారావు అలకాపురి సత్యసాయిబాబా ట్రస్ట్ ప్రతినిధి కూచిమంచి సూర్యనారాయణమూర్తి, అలకాపురి శిరిడి సాయి ట్రస్ట్ మెంబర్ పి.వి.జి.కె మూర్తి, వోలేటి శ్రీనివాసాచార్యులు పుత్తూరి బాలకృష్ణమూర్తి, మామిడాల అర్జున్, తంగిరాల అరుణకుమార్, మరదాపు రామ్మోహన్‌రావు, డా. జీదిగుంట ర మణరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ నాటకంలో శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరమణ, దుర్యోధనుడిగా మామిడాల అర్జునరావు, అర్జునుడుగా బి.నారాయణస్వామి, తన నటనతో ప్రేక్షకులను మెప్పించగా పులిగడ్డ మంగపతిరావు సంగీతాన్ని, బి. పరమేశ్వర్ మేకప్‌ను సమకూర్చారు. వక్తలందరు నటుల నటనాకౌశలాన్ని కొనియాడారు. వేదిక మీద కళాకారులను, అతిదులను సత్కరించారు. ఈ నాటకానికి మల్లాది హరీష్ సహకారాన్నందించారు. నాటకానికి ముందు చి. కుమారి సాన్విఖ నర్తించిన కూచిపూడి నాట్యం ప్రేక్షకులను ఆలరించింది.

# ఆకట్టుకున్న టీమ్ కూచిపూడి నృత్య ప్రదర్శనలు







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : ప్రముఖ కూచిపూడి నృత్య దర్శకుడు పసుమర్తి కృష్ణమూర్తి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా టీమ్ కూచిపూడి నృత్య ప్రదర్శనలు భారతీయ విద్యాభవన్ లో నిర్వహిం చారు. పసుమర్తి కృష్ణమూర్తి నృత్య దర్శకత్వం వహించిన సుమారు 40 పై చిలుకు పాట లను 80 మంది కళా కారులతో 14మంది గురు వుల ఆధ్వ ర్యం లో కూచిపూడి సాంప్రదాయ గురు వుల సమక్షంలో దేశవ్యా ప్తంగా విస్తరించిన కూచిపూడి ప్రముఖుల ఆధ్వర్యం లో అత్యద్భుతంగా నిర్వహించారు. కూచి పూడి వారసత్వ సంపదను తరతరాలుగా వ్యాప్తి చేస్తున్న ఎందరో మహనీయులలో, వెండితెర ద్వారా తెలుగునాట ప్రజలకు కూచిపూడి సాంప్ర`దాయ నృత్యాన్ని సుపరిచితం చేసిన పసుమర్తి కృష్ణ మూర్తి చేశారని వక్తలు తెలిపారు. భావి తరాలకు పసుమర్తి కృష్ణమూర్తి నాట్య శైలిని పరిచయం చేస్తూ.. ఆ శైలిలోని గొప్పతనాన్ని చూపించే మహెూన్నతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పసుమర్తి ఉదయభాస్కర్, (పసుమర్తి కృష్ణమూర్తి, తనయుడు) కార్యక్రమానికి సహకారం అందించిన 14 మంది గురువులను అభినం దించారు. కార్యక్రమానికి అడ్వైజర్ గా పసుమర్తి రామలింగ శాస్త్రి వ్యవహరించారు.

## తెలంగాణ రైజింగ్ -2047 కల సాకారానికి యువత పాత్ర ఎంతో కీలకం-సెర్ఫ్ సి.ఈ.వో. దివ్య దేవరాజన్










సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రైజింగ్ 2047 కల సాకారానికి యువత పాత్ర ఎంతో ముఖ్యమని,అందుకు అనుగుణంగా మారుతున్న కాలానికి తగ్గట్టుగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని అనుకున్న లక్ష్యాలను సాధించుటకు ఆనేక సవాళ్ళను అధిగమించి ముందుకు సాగాలని సెర్ఫ్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ అన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ఈనెల 10వ తేదినుంచి 13వ తేదివరకు కళాశాల విద్యార్థులు,ప్రజలు ఏక్కువ సంఖ్యలో ప్లీనరీ సెషన్స్‌లో పాల్గొంటున్నారు. గురువారం హైదరాబాద్‌నుంచి ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలనుంచి 300 మంది,ఎం.ఏ.ఎం. మోడల్ జూనియర్ కళాశాలనుంచి 250 మంది,మహబూబీయా మహిళా జూనియర్ కళాశాల నుంచి 250 మంది విద్యార్థులను తెలంగాణ రైజింగ్ సదస్సులో ప్రదర్శిస్తున్న అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ మార్గద ర్శకాలకు లోబడి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నోటల్ అధికారి పర్యవేక్షణలో సమ్మిట్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సదస్సులో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ల్లో ప్రదర్శిస్తున్న అన్ని అంశాలపై ఆసక్తిగా విద్యార్థులు తిలకించి, ఆనేక ప్రశ్నలను నిపుణులద్వారా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో మహిళలు ఎంతో కీలక పాత్రను పోషిస్తు న్నారని ,చిన్న చిన్న సమస్యలకు కృంగిపోకుండా, ధృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నందున అదే స్ఫూర్తితో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించుటలోకూడా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. భారత ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుప్తా ప్రసంగిస్తూ తెలంగాణ రైసింగ్ 2047 విజన్‌ను ఏంచుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. తెలంగాణనుంచి ఒలంపిక్ పథకాలను సాధించేవిధంగా క్రీడల్లో ఆసక్తి కలిగిన యువత కఠినమైన శిక్షలు పొంది ధృఢ సంకల్పంతో కృషిచేసి లక్ష్యాలను సాధించి,రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను మరింతగా పెంచాలని ఆమె ఉద్భోదించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్రపై మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనేహైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని,తెలంగాణ చరిత్ర మహోన్నతమైందని, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమని, చార్మినార్,వేయి స్తంభాల గుడిలాంటివంటి కట్టడాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యునెస్కో చైల్డ్ ప్రొటెక్షన్ కన్సల్టెంట్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ యువత సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఆప్లోడ్ చేయవద్దని,తద్వారా ఆనేక సమస్యలు తలెత్తుటకు అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. వివిధ రంగాల్లోగల నిపుణులు పలు అంశాలపై యువతకు దిశా,నిర్దేశం చేశారు. ప్రస్తుతం ఆధునీక యుగంలో విద్య పట్ల నిర్లక్ష్యం చేయరాదని, విద్య ద్వారానే సమాజంలో పేరు,ప్రతిష్టలు గౌరవం సంపాదించవ చ్చన్నారు. ఇంటర్నేట్ వాడకాల్లో మంచి అంశాలనే పరిగణలోకి తీసుకోవాలని, సైబర్ క్రైమ్ బారినపడ కుండా జాగ్రత్త వహించాలని,రీల్స్ చేయడంవేరు,నిజ జీవితం వేరేదని,యువత వీటిని గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు విద్యార్థులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై కూలంకుషంగా వివరించిన వారికి ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరి అనితా రామచంద్రన్, ఇంటర్మీడియేట్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య,డైరెక్టర్ శైలజా,సి.డి.పి.ఓ. సుమలత, కో-ఆర్డినేషన్ అధికారి సాయిప్రసాద్, ప్రిన్సిపాల్ హిమబిందు, కాలేజీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల విందు!:



చంద్ర తేజాలయ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సృష్టి ఆర్ట్స్ సమర్పణలో త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి జరిగింది. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఈ వేడుక జరిగింది.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## ఘనంగా బంగారి మైసమ్మ వార్షికోత్సవ వేడుకలు




కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ అస్మత్ పెట్ మట్టి వడ్డెర బస్తిలో బంగారి మైసమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, కుమ్మరి బాలరాజ్, ఆలయ కమిటీ సభ్యులు మట్టి శ్రీనివాస్, మల్లేష్, గోపాల్ కుమార్, నాగేష్, మురళి, ఎం కుమార్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశం అయిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ శ్రీనివాస్ నగర్ జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డివిజన్‌లో ఉన్న పెండింగ్ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట నూతన సీసీ రోడ్, డ్రైనేజీ లైన్లు, వాటర్ లైన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం మేడిబావిలోని జై భవానీ ఆలయం వద్ద జరుగుతున్న సీసీ రోడ్‌పనులను పరిశీలించారు. త్వరగా రోడ్ పనులు మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, కుషాల్, జిహెచ్ఎంసి ఏ.ఈ. కౌశిక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్.

## పౌల్ట్రీ రంగ అభివృద్ధికి తెలంగాణ రైజింగ్ దృక్పథం కీలకం : పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ దృక్పథం పౌల్ట్రీరంగ భవిష్యత్తు కు బలమైన దిక్సూచి అవుతుందని ఐపెమా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని పీజేటీఎస్ఏయూలో నిర్వహించిన ఇండియన్ పౌల్ట్రీ సైన్స్ అసోసియేషన్ 40వ వార్షిక సదస్సు ను ఐకార్ డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, ఇండియన్ పౌల్ట్రీ సైన్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. ప్రారంభ సమావేశంలో ఐపెమా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ... తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించిన అభివృద్ధి తత్వాన్ని పౌల్ట్రీ రంగం అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆవిష్కరణలు, శాస్త్రీయ అనుసంధానం,



విద్యా సంస్థలు ,పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాలను పెంపొందిస్తేనే పౌల్ట్రీ రంగం ముందుకు సాగుతుందని చెప్పారు. 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో విజయం, ఐపెమా చేపడుతున్న సాంకేతిక సదస్సులు, వైస్ ఛాన్సలర్ల సమావేశాలు, యువత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు శాస్త్ర ఆధారిత వృద్ధి కీలకంగా ఉంటుందని స్పష్టం చేశారు. పౌల్ట్రీ రంగం జాతీయ స్థాయిలో దీర్ఘకాలిక వృద్ధి సాధించాలంటే పరిశోధనలకు నిరంతర మద్దతు, ఆధునిక సాంకేతికత విస్తృత వినియోగం, విద్యా సంస్థలు ,పరిశ్రమల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఐపెమా స్పష్టం చేసింది. ఈ అంశాలు భారతదేశ పౌల్ట్రీ విలువ గొలుసును కొత్త ఎత్తులకు తీసుకెళ్తాయని సంస్థ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 400 మందికి పైగా శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, పరిశ్రమ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదినాన్ని భక్తి భావంతో అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకొని రాజధాని పాస్టర్ ఫెలోషిప్స్ ఆధ్వ ర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకకు ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహనీయుడు ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుప్రభు సాటి మానవుడిపై చూపిన ప్రేమ, ఆయన సేవాతత్పరత, బోధనలు, శాంతియుత మార్గం అందరికీ ఆచరణీయమన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకలరాముయాదవ్, పాస్టర్లు లెనోర్డ్ మీఘర్, రెవరెండ్ డాక్టర్ దార్ల విజయ్, రెవరెండ్ డాక్టర్ జి.డి. క్రిస్టాఫర్, రెవరెండ్ డాక్టర్ జి.సుదర్శన్, మనీ ప్రసా ద్, సుదర్శన్, డానియల్ బాబు, కృష్ణప్రసాద్, శ్రీనివాసరాజు, ఆనంద్ కుమార్, సదానందం, వినోద్ కుమార్, విక్టర్, ఎర్రబాబు, ఎలీషా, నాయకులు బైరు అనిల్, మల్లేష్ యాదవ్, నర్సింగ్, కిట్టు, నగేష్, డేనియల్ షేక్, సూర్యప్రకాష్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ పేదవారికి అండగా ఉంటుంది : పెద్ద గొల్ల నాగరాజు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఐడియల్ చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ వెంకటస్వామి, చిరంజీవి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి గ్రామం కు చెందిన పెద్దగొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేస్తామని తెలిపారు.

## అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అమలు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి అందించడానికి కృషి చేస్తుందని, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ నగరంలో ఐటీ శాఖ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యొక్క సమస్యలు, కొత్తగా ఏర్పాటైనా డివిజన్ లపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పీఎల్ గ్రాండ్ ఫైనల్‌కు రెడీ అవుతున్న జట్లు




అమీర్ పేట,మేజర్ న్యూస్:హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ గ్రాండ్ ఫైనల్‌కు సిద్ధమవుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగబోయే ఈ ఫైనల్ మ్యాచ్ క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని, సంగీత ప్రియులకు ఆత్మను హత్తుకునే మ్యూజిక్‌ను అందించనుంది. ప్రఖ్యాత గాయకుడు లక్కీ అలీ ఛాంపియన్‌షిప్ రాత్రి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. డిసెంబర్ 10న జరిగిన ప్లేఆఫ్ మ్యాచ్ ,ఎలిమినేటర్, క్వాలిఫైయర్ మ్యాచ్‌లలో నాలుగు ఫ్రాంఛైజీలు హోరాహోరీగా తలపడ్డాయి. చివరకు,ఆల్ స్టార్స్ మరియు క్రెడికాన్ మావెరిక్స్ జట్లు టైటిల్ పోరుకు అర్హత సాధించి, ఫైనల్‌కు చేరుకున్నాయన్నారు. కేవలం ప్లేఆఫ్ మ్యాచ్‌లకే 1,500 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. దీంతో లీగ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తం ప్రేక్షకుల సంఖ్య 7,000 మందికి పైగా పెరిగింది. ఫైనల్ మ్యాచ్‌కు కూడా ప్రేక్షకుల సంఖ్య 9,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో మద్దతుతో,హెచ్‌పీఎల్ హైదరాబాద్‌లోని అత్యంత చురుకైన కొత్త క్రీడా ఉద్యమంగా నిరూపించుకుందన్నారు. ఈ తొలి సీజన్‌లో ఆల్ స్టార్స్,క్రెడికాన్ మావెరిక్స్, కీర్తి వారియర్స్,నంది ఛార్జర్స్, ది రాప్టర్స్,టెరామూర్ టైటాన్స్,స్ట్రాబ్రీ స్మాషర్స్, దాసోస్ డైనమోస్ ఎనిమిది ఫ్రాంఛైజీలు పాల్గొన్నాయని తెలిపారు.

### నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలి - కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్‌బీ నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ జానకీ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ. 1.05 లక్షల వ్యయంతో కొత్త సిసి రోడ్ పనులు వేయబడుతున్నట్లు జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి సిసి రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ పనులను అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా వాటర్ స్టాగ్నేషన్ పాయింట్స్ ఉండకుండా స్లోప్ మ్యాచ్ చేస్తూ పనులు చేయాలని సూచించారు. కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని తెలిపారు. అలాగే, ఈ రోడ్ పనులు పూర్తయి న తర్వాత కాలనీ వాసుల రాకపోకలు మరింత సులభంగా, సురక్షితంగా మారుతాయని పేర్కొన్నారు.

## ఎస్.పీ. బాలసుబ్రమణ్యం విగ్రహంపై వివాదం తగదు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రవీంద్ర భారతిలో గాయకుడు ఎస్పి బాలసుబ్రమణ్యం విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం తగదని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్ చౌదరి అన్నారు. గురువారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఆయన సమితి సభ్యులు కమలేష్, ఆనంద్ ,గోపాలకృష్ణ, చిట్టి బాబులతో కలిసి మాట్లాడారు. అందరిని గౌరవించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలపై ఉన్నదని అన్నారు. బాలు విగ్రహాన్ని ప్రభుత్వం పెట్టాలని నిర్ణయిస్తే క్రాంతి దళ్, ఇతర సభ్యులు వ్యతిరేకించడం దురదృష్టకరమన్నారు. గద్దర్ వంటి తెలంగాణ కవుల విగ్రహాలను సైతం ప్రతిష్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి పొందేందుకు ప్రయత్నించాలని కోరారు. ఉభయ రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసి ముందుకు నడవాలని తెలిపారు. తెలుగు కవులను గౌరవించుకోవాలని అన్నారు. బాలు విగ్రహ స్థాపనను అడ్డుకుంటే తాము పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన వెల్లడించారు.

## బిన్ రెడ్డినగర్ అలివేలు మంగ ఆడిటోరియం ప్రాంగణంలో కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

● స్వంత నిధులతో నిర్మించనున్న కటికరెడ్డి అరవిందరెడ్డి ● అరవిందరెడ్డి సేవా కార్యక్రమాలను కొనియాడిన కాలనీల వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ కాలనీలో ప్రఖ్యాతి గాంచిన అలివేలు మంగ ఆడిటోరియం ప్రాంగణంలో కాలనీ వాసుల అభ్యర్థన మేరకు కాలనీ అభివృద్ధి పట్ల అంకిత భావంతో ఉన్న బారాస బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి దాదాపు 25 లక్షల రూపాయల స్వంత నిధులతో నిర్మించబోతున్న అద్భుతమైన కల్యాణ మండపం శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం కాలనీ వాసులు భవ్యంగా నిర్వహించారు. కాలనీ వాసుల సౌకర్యం కోసం ముందుండి సేవ చేస్తున్న అరవిందరెడ్డి మహోన్నత నిర్ణయం ప్రజల హృదయాలను గెలుచుకుంది. సమాజాభివృద్ధికి మద్దతుగా తీసుకున్న ఈ అడుగు బిఎన్‌రెడ్డినగర్ కాలనీకి కొత్త గుర్తింపును తీసుకురానుందనే నమ్మకం కాలనీ వాసులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సేవలో ముందుండి - అభివృద్ధిలో అగ్రగామి గా ఉన్న కటికరెడ్డి అరవిందరెడ్డి దంపతులను కాలనీ వాసులు సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పురుషోత్తమ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ధన్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ రాములు, ట్రెజరర్ నవీన్‌కుమార్, జాయింట్ సెక్రటరీ రవికిరణ్‌రెడ్డి, కమిటి సభ్యులు ప్రభాకర్‌గౌడ్, కాశిరెడ్డి, అజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, హరిగోపాల్, శ్రీ దేవిపోచమ్మ టెంపుల్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, సెక్రటరీ లక్ష్మారెడ్డి, టెంపుల్ కమిటి సభ్యులు బిక్షపతి, పెంటారెడ్డి, జలందర్‌రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ సెక్రటరీ సాయిబాబు,ఎన్‌కెడినగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, బాలాజీనగర్ కాలనీ సెక్రటరీ ముడుపు సందీప్‌రెడ్డి, సాయిరాంనగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీ రాంనగర్ కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పెద్దలు గుర్రం బుచ్చిరెడ్డి, మంగపతిరావు, శ్రీధర్, కొండల్‌రెడ్డి, వేణుగోపాల్, చెన్నారెడ్డి, ప్రసాద్, సూర్యనారాయణ, శేషగిరిరావు, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, సత్యనారాయణ, రాఘవేంద్రరావు, రఘు, బాలక్రిష్ణ, శ్రీనివాస్, బిక్షపతిగౌడ్, కాలనీ మహిళా మణులు శాంతకుమారి, సువర్ణ, శ్రావణి, విష్ణుకుమారి, పుష్ప, జయ, బిఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్‌రావు, పార్టీ ఉపాధ్యక్షులు సందడి సందీప్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు విరగ్గొట్టి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన గోల్కొండ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఇంటి తాళాలు విరగ్గొట్టి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను గోల్కొండ పోలీసులు అరెస్టు చేసినట్లు టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి.....గోల్కొండలోని రేశంబాగ్‌కు చెందిన మహ్మద్ యూనస్ ఈనెల 4వ తేదిన తన ఇంట్లో చోరీ జరిగిందంటూ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న గోల్కొండ పోలీసులు సి.సి. కెమెరాలద్వారా కేసును వేగంగా ,విచారణను చేపట్టారు. ఈ విచారణలో గోల్కొండ ఫోర్ట్‌వద్ద రేశంబాగ్‌కు చెందిన ఆటో డ్రైవర్ సయ్యద్ సోహెల్ (21),ఏ.సి.మెకానిక్ మహ్మద్ ఉస్మాన్ ఉల్లా (20)లు అనుమానస్పదంగా కనిపించడంతో, వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో,వారిద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి ఐదు సెల్‌ఫోన్లు, కొంత నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఇన్స్పెక్టర్ పి. సైదులు ఆధ్వర్యంలో క్రైమ్ టీమ్ పోలీసులుకల్పి కేసును ఛేధించారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ పాపిరెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పాపిరెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అండ్ దెవ లప్‌మెంట్ అసోసియేషన్ తరఫున కాలనీ ఐక్యత, శాంతి, పరస్పర సౌహార్దం దృష్ట్యా కాలనీ వాసులందరి సమక్షంలో వారి సంపూర్ణ మద్దతుతో ఎటువంటి ఎన్నికలు నిర్వహించకుండా ఏక గ్రీవంగా నూతన అసోసియేషన్ బృందాన్ని ఎంపిక చేసుకున్నారు. కాలనీ మొత్తం ప్రజలు ఒక వేదికపై చేరి కలిసి కట్టుగా చర్చించి కాలనీ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రజల సహకారం, నమ్మకం, ఐక్యత ప్రతిఫలంగా ఈ కొత్త బృందం ఏర్పడిందని కాలనీవాసులు తెలిపారు. ప్రజల సూచనలతో ముందుకు సాగడాన్ని ప్రధానంగా తీసుకొని పని చేయడానికి సంకల్పించారు. కాలనీని ఒక ఆదర్శ కాలనీగా తీర్చి దిద్దడంలో ప్రతి నివాసి భాగస్వామ్యం కావాలని అసోసియేషన్ బృందం (2025 - 2027 ) కాలనీ ప్రెసిడెంట్ ఇజ్జగిరి సాంబయ్య, జనరల్ సెక్రటరీ ఆర్. రవినాయక్, వైస్ ప్రెసిడెంట్లు ఆర్. శ్రీరామ్, ఎస్ఎమ్ బాషా, ఆర్. రూప్‌సింగ్, గౌరవ సలహాదారులు ఎన్. జానకిరామ్, పి.సి తిమోతిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎస్. మమత, డి. సుజాత, వై. సత్యవేణి, వర్కింగ్ ప్రెసిడెంట్ యు. శ్రీను, జి. సందీప్, కోశాధికారి కె. రమేష్, బి.రమణ, కల్చరల్ సెక్రటరీ జె. ఉమారాణి, యం. శిరీష, పి. అనూష, ఏ.మీనా, జాయింట్ సెక్రటరీ కె.రమేష్, టి. నిఖిల్, అడ్వైజర్ టి. పురుషోత్తమ్, కె. రాములు, ఆర్.సురేష్, గౌరవ అధ్యక్షులు జై రాం, కాలనీ దేవాలయం కమిటి చైర్మన్ టి. సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వి. వెంకటేశ్వర్‌రావు, అమర్నన్, జనరల్ సెక్రటరీ సిహెచ్. ఉదయశ్రీ, జాయింట్ సెక్రటరీ డి. శివశంకర్, యం. సరస్వతి, యం. ఆంజనేయులు, వెంకటేశ్వరమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జి. అరుణ, కె. ఉమాపతి, సిహెచ్. రమేష్, సి. కృష్ణవేణి, ఎన్. అరుణ, కార్యవర్గ సభ్యులు కె. స్వాతి, పి. నీలమ్మ, జె. రజని, ఎన్.చంద్రకళ, ఎస్. సుజాత, కె. సంగ, డి వెంకన్న, కె.యాదగిరి, ఎస్. గిరిరాజ్, కె. కిరణ్, కె. వెంకటయ్య లు ఎన్నికయ్యారు.

## దశల వారీగా డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తాం

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి కాలనీలో 35 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్ల పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని త్వరలోనే దశల వారిగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, సీనియర్ నాయకులు చిన్నా యాదవ్, రంగారెడ్డి కాలనీ అధ్యక్షులు బొమ్మిడి రంగారెడ్డి, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ భువనేశ్వరి, తిరుమలరావు, రాజేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బాలరాజు, మల్లికార్జున్, కోటేశ్వర్‌రావు, శరత్, రఘుపతి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మేయర్ విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా నిత్యం ఏదో ఒక చోట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు గురువారం నగర మేయర్ విజయలక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, సునీల్ లు మేయర్‌కు జ్ఞాపికలను అందజేశారు.

## జి.పి.ఓ.ల సంఘం హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:గ్రామ పాలన అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లాకు బుధవారం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక జి.పి.ఓ. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ,టి.జి.టి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక,,టి.జి.టి.ఏ. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్, జి.పి.ఓ. రాష్ట్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ కె.చంద్రయ్య,రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రావణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేకంగా నూతనంగా ఎన్నిక అయిన హైదరాబాద్ జిల్లా కార్యవర్గం ప్రతినిధులను ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు.

## లయన్ డా. ఎస్.పి.భారతిని ఘనంగా సత్కరించిన దూరదర్శన్ ప్రతినిధులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రామంతాపూర్‌లోని దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జరిగిన "మువ్వల సవ్వడి" డ్యాన్స్ పోటీలకు జడ్జిగా వ్యవహరించిన కూచిపూడి నాట్యమయూరి,లయన్ డా. ఎస్.పి. భారతిగారిని దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్‌తోపాటు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతిని వారు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు బయలుదేరిన ఇందిరా ప్రియదర్శిని కళాశాల విద్యార్థిని విద్యార్థులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను గురువారం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు,ఏ.ఏ.ఎం. మోడల్ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేకంగా బస్సుల్లో గ్లోబల్ సమ్మిట్‌కు బయలుదేరి,అక్కడి స్టాల్స్‌ను ప్రత్యేకంగా తిలకించారు.

# ఐక్యతతోనే కాలనీల సమగ్రాభివృద్ధి సాధ్యం

## కాకతీయ నగర్ కాలనీ రజతోత్సవ వేడుకలో నందికంటి శ్రీధర్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఐక్యతతోనే కాలనీలు శరవేగంగా సమగాభివృద్ధి చెందు తాయని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ 25 సంవత్సరాలు పురస్కరించుకుని బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రజతోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భం గా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ రజతోత్సవ సంబురాలు ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ వాసులకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో ప్రజలకుకావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, వారి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ వాసుల నడుమ ఉన్న ఐక్యమత్యంతో ఇది సాధ్యమైందని ఇతర కాలనీలు వారు కూడా ఇదే రీతిలో తమ కాలనీలను అభివృద్ధి చేసుకోవాలని,ఇందుకు తన వంతు సహకారం ఉంటుందని నందికం టి శ్రీధర్ హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీ అసోసియేషన్ నాయకు లు పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అంతకు ముందు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత 25 సంవత్స రాలుగా తమ కాలనీ అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. తాము సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుని వెళ్ళగానే నిధులు కేటా యించారని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి వారి సంపూర్ణ మద్దతుతౌ కాలనీలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నా మని చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సొంత డబ్బులతో కాలనీలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సహాయ సహకారంతో తమ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించుకోవటం జరిగిందని ఈ సందర్భంగా అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.తమ కాలనీవాసి ఏ.రవీంద్రనాథ్ సొంత డబ్బుతో కాలనీ స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయనకు ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ బద్దం పరుశురాం రెడ్డి, ఏ. నటరాజన్, కాలనీ అధ్యక్షుడు పి.దశరథ్ , ప్రధాన కార్యదర్శి ఎన్. సీతారాంరావు, సీని యర్ ఉపాధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షుడు గుత్తి రాంచందర్, సెక్రెటరీ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రావు, మోహన్ కుమార్, ప్రసా ద్, మహిళా అధ్యక్షురాలు జె.మంజులరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.లహరిక, యువత అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వికాస్ నేత, మనోజ్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారత తొలి సోడియం అయాన్ స్టోరేజ్ వ్యవస్థలను ఆవిష్కరించిన న్యాక్సియాన్ ఎనర్జీ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శుభ్రమైన శక్తి రంగంలో కీలక మైలురాయిగా, దేశంలోని తొలి ప్రత్యేక సోడియం-అయాన్ ఎనర్జీ సంస్థ న్యాక్సియాన్ ఎనర్జీ భారత మార్కెట్లో సోడియం-అయాన్ ఆధారిత ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను అధికారికంగా ఆవిష్కరించింది. పూర్తిగా దేశీయంగా రూపుదిద్దుకున్న ఈ సాంకేతికత, లీడ్ అసిడ్ బ్యాటరీలకు భద్రతాయుతమైన, తేలికైన, ఖర్చు తగ్గించే ప్రత్యామ్నాయంగా నిలవనుంది. గృహ, వాణిజ్య, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో పెరుగుతున్న శుద్ధమైన శక్తి అవసరాలను తీర్చేందుకు ఈ ప్లాట్‌ఫారమ్ కీలక పాత్ర పోషించనుంది.కొయంబత్తూరులోని తయారీ కేంద్రంలో డిజైన్ నుంచి నిర్మాణం వరకు రూపొందించిన ఆల్-ఇన్-వన్ వ్యవస్థలో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ ఎంపీపిటీ అన్నీ ఒకే యూనిట్‌గా సమీకరించబడ్డాయి. పాత తరహా బ్యాటరీల్లో కనిపించే నీళ్లు నింపడం, తుప్పు, ఉబ్బడం వంటి సమస్యలను పూర్తిగా తొలగించే జీరో మెయింటెనెన్స్ డిజైన్ దీని ప్రత్యేకత. దీర్ఘ చక్రాయుష్షు, అత్యుత్తమ పనితీరు, భారత వాతావరణ సహనానికి అనుకూలంగా ఉండటం దీని బలోపేత లక్షణాలు. డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్ జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, సోడియం-అయాన్ టెక్నాలజీ దేశ శక్తి స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా ముడిపదార్థాల పరిమితులను అధిగమించడంలో ఈ ఆవిష్కరణ పెద్ద అవకాశమని పేర్కొన్నారు. అగ్ని పట్టని, విషరహిత రసాయన నిర్మాణం కారణంగా థర్మల్ రన్‌వే ప్రమాదాలు లేకపోవడం గృహాలు, కార్యాలయాలు, ఇండోర్ ఇన్‌స్టాలేషన్‌లకు ఈ వ్యవస్థను మరింత అనుకూలంగా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోడియం-అయాన్ బ్యాటరీలు వేగంగా చార్జ్ అవడం, అధిక శక్తి ఉత్పత్తి ఇవ్వడం వీటి ప్రధాన ప్రయోజనం. న్యాక్సియాన్ రూపొందించిన కొత్త వ్యవస్థలు ఏసీలు, కంప్రెసర్లు, పంపులు, వెల్డింగ్, కట్టింగ్ వంటి భారీ లోడ్లను సైతం సులభంగా నడిపే సామర్థ్యం కలిగి ఉన్నాయి. "ఇది కేవలం బ్యాటరీ ఆవిష్కరణ కాదు, భారత భవిష్యత్తు శక్తి నిర్మాణానికి స్వచ్ఛమైన, స్థానిక పరిష్కారం" అని న్యాక్సియాన్ ఎనర్జీ ఇండియా సీఈఓ అభిషేక్ రెడ్డి అన్నారు. డీజిల్ జనరేటర్ల వినియోగం అధికంగా ఉన్న భారతదేశానికి ప్రత్యామ్నాయంగా నిలిచేలా ఈ ప్లాట్‌ఫారమ్ రూపుదిద్దుకుంది. లీడ్ అసిడ్ బ్యాకప్ వ్యవస్థలతో పోలిస్తే 2, 3 రెట్లు ఎక్కువ ఆయుష్షు, తక్కువ ఆపరేషనల్ ఖర్చులు, 60 శాతం తక్కువ బరువుతో వచ్చే ఈ సిస్టమ్స్ గృహాలు మొదలుకొని పారిశ్రామిక యూనిట్ల వరకు సులభంగా ఇన్‌స్టాల్ చేయవచ్చు. 30ళీ%జ% నుంచి 70ళీ%జ% వరకు పనిచేయగల ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 3.5, 5, 10 కిలోవాట్ మోడళ్లలో ఇవి అందుబాటులోకి వచ్చాయి. దేశవ్యాప్త విస్తరణ ప్రణాళికలో భాగంగా కంపెనీ ఈ ఏడాదిలోనే 200 కోట్లు పెట్టుబడి పెట్టి, ఉద్యోగ శక్తిని 50 శాతం పెంచనుంది. వచ్చే సంవత్సరం నుంచి తెలంగాణలో కొత్త తయారీ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఇప్పటికే సాగర్ సిమెంట్స్, డీలర్లతో పాటు వివిధ పారిశ్రామిక క్లస్టర్లలో సేవలు అందిస్తున్న న్యాక్సియాన్ ఎనర్జీ, సంపూర్ణంగా దేశీయంగా తయారైన సోడియం-అయాన్ టెక్నాలజీతో భారత విద్యుతీకరణ, సరఫరా గొలుసు స్వావలంబన, సుస్థిర పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తోంది.

# ఇండిగో ప్రయాణికులకు క్షమాపణ, రూ. 10,000 ట్రావెల్ వోచర్లు!

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కస్టమర్ల సంరక్షణ తమ ప్రథమ ప్రాధాన్యత అని ఇండిగో విమానయాన సంస్థ ప్రకటించింది. ఇటీవల ఏర్పడిన కార్యాచరణ అంతరాయం తరువాత, రద్దు చేయబడిన విమానాలకు సంబంధించిన అన్ని రిఫండ్‌ల ప్రక్రియను పూర్తి చేసినట్లు ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. రిఫండ్‌లు మరియు ట్రావెల్ వోచర్లు: రిఫండ్‌ల వివరాలు: రద్దు చేయబడిన విమానాలకు సంబంధించిన రిఫండ్‌లలో ఎక్కువ భాగం ఇప్పటికే కస్టమర్ల ఖాతాలలో జమ అయ్యాయని, మిగిలినవి కూడా త్వరలో జమ అవుతాయని ఇండిగో పేర్కొంది. ట్రావెల్ పార్ట్‌నర్ బుకింగ్‌లు: ప్రయాణ భాగస్వామి ప్లాట్‌ఫారమ్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి కూడా రిఫండ్‌ల ప్రక్రియ ప్రారంభించబడింది. పూర్తి వివరాలు లేని వారు %ఎబరశీఎవతీ.వఞజూవ-తీఱవఅఎవఏస్త్రశీఱఅనఱస్త్రశీ.ఱఅ% కు మెయిల్ చేయాలని కోరింది. ప్రత్యేక నష్ట పరిహారం: డిసెంబర్ 3, 4, 5 తేదీలలో కొన్ని విమానాశ్రయాలలో గంటల తరబడి చిక్కుకుపోయిన మరియు తీవ్రంగా ఇబ్బంది పడిన ప్రయాణికులకు ఇండిగో క్షమాపణ చెప్పింది. ఈ కస్టమర్లకు అదనంగా ?10,000 విలువైన ట్రావెల్ వోచర్‌లను అందిస్తామని ప్రకటించింది. ఈ వోచర్లను రాబోయే 12 నెలల్లో ఇండిగో ప్రయాణాల కోసం ఉపయోగించుకోవచ్చు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అదనంగా: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, విమానం బయలుదేరడానికి 24 గంటల లోపు రద్దు చేయబడిన కస్టమర్లకు ఇండిగో ఇప్పటికే ?5,000 నుండి ?10,000 వరకు (విమానం యొక్క బ్లాక్ టైమ్‌ను బట్టి) పరిహారం అందిస్తుంది. ?10,000 ట్రావెల్ వోచర్లు ఈ పరిహారానికి అదనంగా ఇవ్వబడుతున్నాయి. ఇండిగో ఎల్లప్పుడూ ఆశించే సురక్షితమైన, సున్నితమైన మరియు నమ్మదగిన ప్రయాణ అనుభవాన్ని తిరిగి తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని సంస్థ తెలిపింది.

# అన్నదానం..!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అశోక్ నగర్ లోని అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిరామ్ జన్మదిన పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా సివిల్స్, గ్రూప్ అభ్యర్థుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో తమ వంతు భాగస్వాములు కావడానికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు 2000 మందికి పైగా అన్నదానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఉద్యోగులు అనిల్ , కీర్తి,భాను, అశోక్ ,చింటూ, నరసింహ, ప్రవీణ్, రేష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ జాబ్ మేళాకు విశేష స్పందన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ సంఘ సేవకులు టి దినకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముషీరాబాద్ లోని నిరుద్యోగ అభ్యర్థులకు గురువారం ముషీరాబాద్ లోని హెరిటేజ్ ప్యాలెస్ లో నిర్వహించిన ఉచిత మెగా జాబ్ మేలాకు విశేష స్పందన లభించింది. ఈ మేళాలో 195 కంపెనీలు పాల్గొనగా 5200 మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. వీరిలో 2010 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియమక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జాబు నిరుద్యోగ జాబ్ నిర్వాహకులు టి దినకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల లక్షరాదిమంది చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు రావడం లేదని తెలిపారు. ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఐటీ కంపెనీలు, ప్రైవేట్ ఆస్పత్రులు యజమాన్యాలు, హెూటల్ మేనేజ్మెంట్ సంస్థలు, ఇతర ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి ఈ నిరుద్యోగ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తన ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరుద్యోగ మేళాకు 5000 మందికి పైగా నిరుద్యోగులు పాల్గొనడం వారిలో 2100 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని నిరుద్యోగమేళాలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా తనకు వీలైనంతవరకు విశ్వభాద్ తనకు వీలైనంత వరకు ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాల సేవా కార్యక్రమాలు అందిస్తానని దినకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దినకర్ రెడ్డి టీం సభ్యులు పాల్గొన్నారు.

# 15న కోదాటి' జయంతి ఆత్మీయ సత్కారాలు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఈనెల 15న స్వాతంత్ర్యసమరయోధుడు, గ్రంథాలయ ఉద్యమ కారుడు ఏపీ గ్రంథాలయ పరషత్ మాజీ అధ్యక్షుడు కోదాటి నారాయణరావు 112వ జయంతిని పురస్క రించుకుని గ్రంథాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు ఆత్మీయ సత్కారాలు చేయనున్నట్లు కామన్ డయాస్ సంస్థ అధ్యక్షులు తంగెళ్ళపల్లి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే కవిసమ్మేళనం-పుస్తకం, గ్రంథాలయాల ప్రాధాన్యతపై నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మీయ సత్కారాలు పొందే ఉద్యోగులు,జర్నలిస్టులు వీరే-ఎల్.చంద్రకళ(గ్రేడ్1,సీసీఎల్), భాగ్యాగౌడ్ (ఔట్‌సోర్సింగ్), శ్రీకాంత్ యాదవ్ (ఔట్‌సోర్సింగ్), ప్రవల్లిక(సికింద్రాబాద్ సిటీ గ్రంథాలయం), ప్రశాంతి(ఔట్‌సోర్సింగ్), రాజేశ్(సీసీఎల్ ఉద్యోగి), జయసూర్య(జర్నలిస్టు), విజయానందరావు(జర్నలిస్టు), గుడి గణేష్(జర్నలిస్టు), చిలుకూరి అఖిలేష్(జర్నలిస్టు), రేణుక(సీసీఎల్), సులోచన(సీసీఎల్)-తో పాటు 5గురు సీసీఎల్ విద్యార్థులకు ఆత్మీయ సత్కారం ఉంటుందన్నారు. చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో ఈనెల 15న ఉదయం 10గం.లకు ఈ వేడుక ఉంటుందన్నారు. కవులకు తంగెళ్ళపల్లి రచన 'నీ స్నేహం కోసం'కథల పుస్తకం అందజేయబడుతుందని ఆయన తెలిపారు. కవులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని 8790874028 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## రాయదుర్గం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కాలనీ అభివృద్ధికి

# రూ.15 లక్షల నిధులు మంజూరు

### కాలనీ అసోసియేషన్ సభ్యులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి రూ. 15 లక్షల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన పత్రాలను ఎమ్మెల్యే గాంధీ గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.చిన్న,చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు అనువుగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కాలనీ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.రాయదుర్గం కాలనీ అభివృద్ధి కోసం తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని, అవసరమైన మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, కాలనీ వాసులు ఇతరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధికి రూ 357.9 లక్షల నిధులు మంజూరు

### త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో త్వరలో చేపట్టబోతున్న పలు అభివృద్ధి పనులకు రూ 357.9 లక్షలు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం దీనికి సంబంధించిన ఒక ప్రకటన ఆమె విడుదల చేశారు. నూత నంగా చేపట్టబోయే ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని, త్వర లోనే ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సాయినగర్ లో రాచకొండ కమిషనరేట్ పక్కన ఉన్న లైన్లో వినాయక నగర్ యూపీహెచ్ సీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నినిర్మాణం కోసం రెవిన్యూ శాఖ ద్వారా 500 చదరపు గజాల స్థలాన్ని గత కొద్ది నెలల క్రితమే కేటాయించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 15 ఆర్థిక సంఘం ద్వారా ప్లస్ వన్ భవన నిర్మాణానికి 143 లక్షలు మంజూరైనాయని ఆమె వెల్లడించారు. ఇప్ప టికే దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రి య కూడా పూర్తయిందని, త్వరలో ఈ పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. అలాగే, వినాయక నగర్ ఎస్సీ బస్తీలో కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం కోసం ఎంపీ ఈటెల రాజేందర్ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు నుండి 15 లక్షలు మంజూరు చేయిం చారన్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ ద్వారా వినా యక్ నగర్ డివిజన్ కు మరో రూ 2 కోట్ల నిధులు కేటాయించారని వివరిం చారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతి పాదనలు జోనల్ కార్యాలయా నికి పంపిం చినట్లు ఆమె తెలిపారు. ఇటీవలే రూ 47 లక్షలతో డిఏవి పబ్లిక్ స్కూల్ వైపు చంద్రగిరి కాల నీ రోడ్డు పూర్తి చేసామన్నారు. రూ 32 లక్షల తో వినాయక్ నగర్ రోడ్ నెంబర్ 10, 11 పనులు పూర్తి చేశానని తెలిపారు. రూ 130 లక్షల విలువైన దీన్ దయల్ నగర్ వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి కాబోతున్నా యన్నారు. రూ 200 లక్షలతో రేణుక నగర్ బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తి అవుతున్నా యని తెలిపారు. మరో రూ 20 లక్షలతో జెకె కాలనీ లో 900 ఎంఎం దయా ఆర్ సీ సీ పైప్ లైన్ పనులు వేగవంతంగా కొనసాగు తున్నా యన్నారు. సూర్యనగర్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్ అవసరం ఉందని, ఈ పనుల కోసం జిహెచ్ఎంసీ ఆమోదం లభించిందని, రాను న్న రోజుల్లో ఈ పనులు కూడా ప్రారంభిస్తాన ని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు

## గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించాలి

### జోనల్ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్

కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీరా డైమండ్ హైట్స్, ఎన్టీఆర్ నగర్, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీ ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న సీసీ రోడ్డుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. స్థానికులకు సౌకర్యం కల్పించేందుకు కొత్త సీసీ రోడ్లను తక్షణమే నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు.అదేవిధంగా ఇందిరా నగర్,బంజారా స్మశానవాటికలో సీసీ రోడ్డు, బర్నింగ్ పాయింట్, లైటింగ్ ఏర్పాటు, మెయిన్ గేట్ నిర్మాణం, బోర్‌వెల్ రిపేర్ వంటి పనులు అత్యవసరమని పేర్కొన్నారు. వీటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో



స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఓపెన్ జిమ్, లైట్ల ఏర్పాటు, బఫెలో లేక్ బ్యూటిఫికేషన్ వంటి పౌరహిత్యాభివృద్ధి పనుల కోసం జిహెచ్ఎంసి,సిఎస్ఆర్ నిధులు కేటాయించాల్సిందిగా జోనల్ కమిషనర్ ని కోరారు.ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖలతో తక్షణ అంచనాలు చేయించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిని కలిసి, డివిజన్‌లో ఉన్న సమస్యలు, కొనసాగుతున్న పనుల పురోగతి పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని డీసీని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బిజెపి నాయకులు ఎల్లేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్, హెచ్ సి యు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, కల్చరల్ సెక్రటరీ వీనస్, ఇందిరా నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### జీవితాంతం నైతిక విలువలతో జీవించారు : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తన తండ్రి కెవిఎస్ రామ శర్మ జీవితాంతం నైతిక విలువలతో జీవించారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ తెలిపారు.తన తండ్రి వర్ధంతి కార్యక్రమాన్ని అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ కమ్యూనిటీ హాల్లో గురువారం నిర్వహించారు.కాంగ్రెస్ నాయకుడు రవికిరణ్ దేవులపల్లి,తల్లి ఉమా శర్మతో కలిసి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత గల మనిషిగా అందరి మన్ననలు పొందారన్నారు.నీతి, నిజాయితీ,నైతికతలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే మనిషి తన తండ్రి అని కొనియాడారు. వారి ఆశయాలతో పాటు ఆలోచనలను తాను వారసత్వంగా పొందడం గర్వంగా ఉందన్నారు.రామ శర్మగా ప్రజలతో కలిసిపోయిన ఆయన ఎల్లప్పుడూ వారి మదిలో నిలిచిపోతారన్నారు.ఆయన ఆశీర్వాదం తమకెల్లప్పుడూ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.వారు నేర్పిన నైతిక విలువలతో సనత్ నగర్ ప్రజల సేవలో ముందుకు సాగుతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రాజరాజేశ్వరి,సీనియర్ నాయకులు డాక్టర్ హరిదేవరాయ చౌదరి,ప్రొఫెసర్ నవీన్ రాజ్,నాయకులు రవీందర్,శ్రీకాంత్ యాదవ్,కృష్ణ కుమార్,ప్రతాప్ నాయక్,రజనీకాంత్,అమృత,ఆండాళ్ గౌడ్,శంకర్ గౌడ్,సత్యనారాయణ యాదవ్,భాస్కర్ గుప్తా తదితరులున్నారు.

### ఫాస్టర్స్ ప్రేయార్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




కొంపల్లి మేజర్ న్యూస్ : బోయిన్పల్లి పాస్టర్స్ ప్రీయర్ ఫెలోషిప్ చర్చిలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బోయిన్పల్లి డివిజన్ 60 మంది పాస్టర్లు పాస్టర్ అమ్మలకు నూతన వస్త్రాలను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి సొంత నిధులతో అందజేశారు. అనంతరం 150 మందికి విందు భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో కలిసి కార్పొరేటర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ శీలం, చైర్మన్ సుధాకర్ దయాది, వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ అందే, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ కుమార్ , జనరల్ సెక్రెటరీ వసంత్ కుమార్, కవిత, జాయింట్ సెక్రెటరీ బీ శాంసన్, ట్రెజరర్ దాస్, వి జయరాజ్, నెహెమయ్య, సీనియర్ జర్నలిస్ట్ వెంకటన్న, కాలనీ వాసులు రాములన్న, చందర్ గౌడ్, యాదగిరి, శ్యామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బాలానగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. క్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యురాలు సిస్టర్ మీనా, సునీత, సుకీర్తి ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్త్రీల ఉద్యమం వ్యవస్థాపకురాలు, వాక్యోపదేశకురాలు డా. ధెరెసా పాల్ ముఖ్య అతిథిగా హాజరై, క్రిస్మస్ స్ఫూర్తిని, ఏసుక్రీస్తు ప్రేమ సందేశాన్ని వివరిస్తూ అమూల్యమైన సందేశాన్ని అందించారు. చిన్నారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో చిన్నారులు ధరించిన ప్రత్యేక వేషధారణలు, ఆపై వారు క్రిస్మస్ ప్రత్యేక గీతాలకు చేసిన నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా, యేసుక్రీస్తు జన్మదినానికి గుర్తుగా కేక్ కట్ చేసి ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యులు మరియు క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బాలానగర్ డివిజన్‌లోని క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు విజయ్ బాబు, వైజి. కిషోర్, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కి అంతర్జాతీయ కళా నైపుణ్యం అందించిన బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో డిసెంబర్ 5, 6 తేదీల్లో జరిగిన ఆర్కిటెక్చురల్ డైజెస్ట్ డిజైన్ ప్రదర్శనలో బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ పాల్గొనడంతో హైదరాబాద్ సందర్శకులకు ప్రపంచస్థాయి కళా నైపుణ్యం ప్రత్యక్ష అనుభూతిని అందించింది. అహ్మదాబాద్‌లో ఉన్న ఈ గ్యాలరీ అంతర్జాతీయ కళాకారుల అరుదైన సృష్టులను భారతీయ ప్రేక్షకులకు పరిచయం చేసే వేదికగా నిలుస్తుండటం చాలామందికి సంతోషకరమైన విశేషమైంది. డిజైన్ ప్రపంచానికి చెందిన ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ నిపుణులు, కళాభిమానులు గ్యాలరీలో ప్రదర్శించిన వైవిధ్యభరితమైన, అధిక నాణ్యత కలిగిన కళాఖండాలను ఆసక్తిగా వీక్షిస్తూ అభినందించారు. ముఖ్యంగా లగ్జరీ గృహాలు, ప్రత్యేకతను ప్రతిబింబించే వాణిజ్య ప్రాంగణాల కోసం బెస్పోక్, స్టేట్‌మెంట్ మేకింగ్ కళాఖండాలను కోరుకునే క్లయింట్‌లకు ఈ సేకరణలు బాగా నచ్చుతున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రతి ముక్కలో కనిపించే ప్రత్యేకత, చేతిపని నైపుణ్యం, అంతర్జాతీయ కళాత్మక దృక్పథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "భారతీయ డిజైన్ ప్రపంచంలో అంతర్జాతీయ స్థాయి కళను మరింత అందుబాటులోకి తీసుకురావడమే మా ఉద్దేశ్యం. హైదరాబాద్ మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించింది. ఈ స్పందన మా దార్శనికతకు మరింత బలం ఇస్తోంది" అని బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ వ్యవస్థాపకుడు దేవన్ గవర్‌వాలా తెలిపారు. డిజైన్–కేంద్రీకృత కార్యక్రమాల్లో వరుసగా పాల్గొంటూ, ఆర్కిటెక్టులు, డిజైనర్లు, సేకరణకారులు కోరుకునే ప్రీమియం గ్లోబల్ ఆర్ట్‌వర్క్‌లలో విశ్వసనీయ భాగస్వామిగా బెస్పోక్ ఆర్ట్ గ్యాలరీ స్థిరపడుతోంది.

# హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైన 45వ సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఆర్చర్లను ఒక్క వేదికపైకి తెచ్చిన 45వ సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025 ఈరోజు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ,తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి హాజరయ్యారు. టి. రాజు మాట్లాడుతూ 1973లో తొలిసారి హైదరాబాద్‌లో నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ నిర్వహించబడిందని, దాదాపు 48 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ పోటీ తెలంగాణకు రావడం రాష్ట్ర గౌరవమని వెల్లడించారు. ఈసారి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి మొత్తం 403 యూనిట్లకు చెందిన 971 మంది పురుష మహిళా ఆర్చర్లు పాల్గొంటున్నారని తెలిపారు. 1978లో హైదరాబాద్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో బెహరాన్ మిస్త్రీ కెప్టెన్‌గా, కె.ఎం. అహ్మద్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రతినిధులు, ఆల్ ఇండియా ఆర్చరీ అసోసియేషన్ సభ్యులు, కోచ్‌లు, జ్యూరీ సభ్యులు, ఆర్చర్లకు ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన భారత ఆర్చర్లు తరుణ్ రాయ్, దీపికా కుమారి, జ్యోతి సురేఖ, శీతల్ దేవి, అలాగే తెలంగాణకు చెందిన చికితా, తానిపత్రి సనం, రాజేందర్ ప్రణీత అట్లా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


ముఖ్య అతిథి ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ విలువిద్య మన పురాణాల్లోని మహోన్నత సంప్రదాయాలను గుర్తు చేస్తుందని, ఈ క్రీడ అభివృద్ధికి ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాభిమాని అని పేర్కొన్నారు. ఈ నెల 13న ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. అలాగే ఈ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హాజరవుతారని చెప్పారు.

తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్‌కు అవసరమైన క్రీడా వసతులు, కోచ్‌లు, ప్రత్యేక అధికారిక కార్యాలయం ఏర్పాటు కోసం సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరవింద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విన్ రావు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు పుట్ట శంకరయ్య, ప్రిన్సిపల్ స్కంద బాలి, %ూూా×% ప్రతినిధులు జోరీస్, చెరుకూరీ సత్యనారాయణ, టి ఓ ఏ ట్రెజరర్ సతీష్, స్పోర్ట్స్ ఆథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 32వ %చీూజ% సీనియర్ ఇండియన్ రౌండ్, 21వ %చీూజ% సీనియర్ కాంపౌండ్ మరియు 45వ %చీూజ% సీనియర్ రీకర్వ్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఈరోజు ఫలితాల్లో పురుషుల 50మీ ఇండియన్ రౌండ్‌లో హర్యానా ఆర్చర్లు రవి (332), సుమిత్ (332), గౌరవ్ సంజయ్ చందానే (332) తొలి మూడు స్థానాలు దక్కించుకోగా, పురుషుల 30మీ విభాగంలో వికాస్ కుమార్ (343), రోహిత్ కుమావత్ (340), మనీష్ కుమార్ శర్మ (338) టాప్ 3గా నిలిచారుబీ మహిళల 50మీ విభాగంలో సుజాతా మండీ (313), చండి సాహు (310), ఒక్రమ్ నయోబి చాను (307) పదకాలు గెలుచుకోగా, మహిళల 30మీ విభాగంలో దీపికా పాండే (332), ఛావి రాణా (330), భావనా (328) అగ్రస్థానాల్లో నిలిచారు.

## క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

-మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

-ఏకగ్రీవమైన సార్లరావులపల్లి సర్పంచ్ కు అభినందనలు



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల విజయానికి హస్తంపార్టీ సేన కృషి చేయాలని మరోసారి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండలం సార్లరావులపల్లి తండా సర్పంచ్ గా ఏకగ్రీవమైన శ్రీను నాయక్... కెఎల్ఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. సర్పంచ్ శ్రీను నాయక్, ఇన్చార్జి ముఖేశ్ యాదవ్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. క్రమ శిక్షణ గల సీనియర్ నాయకులు, కార్యకర్తల్లారా... కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా... అభ్యర్థుల విజయానికి కృషి చేయకున్నా... క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కెఎల్ఆర్ హెచ్చరించారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలిచిన అభ్యర్థులు భారీ మేజార్టీ సాధించనున్నారని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంధం గూడ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని గంధం గూడ గ్రామంలో గోనె నరేందర్ తన నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. గోపాల్ గురుస్వామి, గోనె నవీన్ గురు స్వామి, మల్లేష్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగిందని నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, దాన్ గట్ల అరుణ్ కుమార్, తలారి రమేష్, అరుణ్ కుమార్, విజేందర్ స్వామి, నరేందర్ స్వామి, ప్రభాకర్, మురళి యాదవ్, పెంటయ్య, బంధప్ప, తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్, మెజార్ న్యూస్: హైదరా బాద్‌లో ఏలి యెంట్ గ్లోబల్ నాయకత్వం – తెలంగాణ రుచులు, సంస్కృతి మంత్రము గ్ధంయూరప్‌కు చెందిన కన్సల్టింగ్ సంస్థ Alientt గ్లోబల్ టీమ్ హైదరా బాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ వంటకాల సువాసనతో పాటు పేరిని నృత్యం వంటి సంప్రదాయ కళారూపాలను ఆస్వాదించింది. ది కలినరి లౌంజ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సర్వపిండి, బరడా, గోధుమ రొట్టె వంటి వంటకాలు తయారు చేయడం నేర్చుకున్నారు. అనంతరం అతిథులకు మక్క పెలాలు, నువ్వుల లడ్డూ, చక్కినాలుతో కూడిన ప్రత్యేక తెలంగాణ స్నాక్ బాస్కెట్ అందించగా, హైదరాబాద్ నవాబీ వంటకాలతో ప్రత్యేక భోజనం వడ్డించారు. కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచిన పేరిని నృత్యం గ్లోబల్ టీమ్‌ను అలరించింది. %ూశ్రీఱవత్% వ్యవస్థాపకుడు ఫాబియో మన్జీ స్థానిక సంస్కృతిని అనుభవించడం అంతర్జాతీయ సహకారాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు. ది కలినరి లౌంజ్ వ్యవస్థాపకుడు గోపీ బైలుప్పల ఇలాంటి కార్యక్రమాలు గ్లోబల్ కంపెనీలకు స్థానిక సంస్కృతి అవగాహన పెంచే వేదికగా నిలుస్తాయని చెప్పారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 డిసెంబర్ 2025

## ఏ.పి. మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల్లో రమేష్ కుమార్ బంగ్ సంస్థాపక ప్యానల్‌దే ఘన విజయం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 7వ తేదిన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్, సరోజినీనాయుడు వనీతా మహావిద్యాలయంలో నిర్వహించిన ఏ.పి. మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలు జరుగగా,ఈనెల 8వ తేదిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ ఓట్ల లెక్కింపు ఎంతో ఉత్కంఠ భరితంగా కొనసాగింది. 14 మందిగల బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలకుగాను ఓట్ల లెక్కింపు ఈనెల 9వ తేదిన ఎన్నికల ప్రక్రియ పూర్తి అయింది. అయితే ఎన్నికల ఫలితాలను న్యూఢిల్లీనుంచి ఈనెల 16వ తేదిన ప్రకటిస్తారని తెలిసింది. ఇదిలా ఉండగా బ్యాంక్ డైరెక్టర్ల గెలుపుకు సంబంధించిన పేర్లను మహేష్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈనెల 18వ తేదిన బ్యాంకుకు నూతన చైర్మన్,వైస్ చైర్మన్‌ల పదవులకు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తారు. ఆరోజు ఎన్నికల ప్రక్రియ పూర్తి కాకపోతే,మరుసటి రోజున ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. 14మంది బ్యాంక్ డైరెక్టర్లకోసం నిర్వహించిన ఎన్నికల్లో సంస్థాపక ప్యానల్‌నుంచి 13మంది డైరెక్టర్లు ఎన్నిక కాగా, ఫౌండర్ ప్యానల్‌నుంచి ఒక డైరెక్టర్‌యే ఎన్నిక అయ్యారు. ఈనెల 7వ తేదిన జరిగిన ఎన్నికల్లో 37,142 ఓటర్లు ఉండగా, అందులో కేవలం 36.16శాతం మేరకు పోలింగ్ జరిగింది. ఈనెల 8వ తేదిన ఓట్ల లేక్కింపు ప్రారంభం అయి,అర్థరాత్రి రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తిఅయి, తెల్లవారు జామున నాలుగు గంటలకు ఓట్ల లెక్కింపుకు ముగింపు పలికింది. ఈ ఎన్నికల్లో ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఎన్నిక కావడం ఎంతో గర్వనీయం..... **బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికల్లో సంస్థాపక ప్యానల్ భీష్మా పితామహ అయిన రమేష్‌కుమార్ బంగ్ వర్గందే పైచేయి.....** మహేష్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికల్లో సంస్థాపక ప్యానల్ భీష్మా పితామహ అయిన రమేష్‌కుమార్ బంగ్ వర్గందే పై చేయిగా నిలిచింది. ఈ ఎన్నికల్లో మొత్తం 14 మంది బ్యాంకు డైరెక్టర్ల పదవుల్లో 13 మంది డైరెక్టర్లు సంస్థాపక ప్యానల్‌నుంచి ఘన విజయం సాధించి తమ సత్తాను చాటిచెప్పారు. ఈ ఎన్నికల్లో ఫౌండర్ ప్యానల్‌తరపున కేవలం ఒక డైరెక్టర్‌యే ఎన్నిక అయ్యారు. ఏ.పి. మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలను ఈసారి స్వయంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తుమధ్య కొనసాగింది. ఎన్నికల నామినేషన్ల ఘట్టాన్ని స్వయంగా దగ్గర ఉండి నిర్వహించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఎన్నికలు మూడు రోజులు ఉండగానే ఆకస్మాత్తుగా ఆమె వారం రోజులపాటు సెలవుపై వెళ్ళారు. ఆమె స్థానంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించడంతో, ఎన్నికల ప్రక్రియ,ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో ఏంతో పకడ్బందిగా చేపట్టారు. ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగింది. ఈ ఎన్నికల నిర్వహణలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,జిల్లా కో-ఆపరేటివ్ అధికారిణి ప్రసన్న,హైదరాబాద్,సికింద్రాబాద్ ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం, జిల్లాకు చెందిన తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, మండల కార్యాలయ సిబ్బంది, జిల్లా కలెక్టరేట్ అధికార,సిబ్బంది,కో-ఆపరేటివ్ సిబ్బంది,సెంట్రల్ జోన్ పోలీసు అధికారులు,పోలీసులు,నాంపల్లి మండల అధికార సిబ్బంది,ఇతర శాఖల అధికార,సిబ్బంది,ఎగ్జిబిషన్ సోసైటీ,కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, సరోజినీనాయుడు వనీతా మహా విద్యాలయ సిబ్బంది తదితరులు ప్రత్యేక చొరవ తీసుకుని,తగిన ఏర్పాట్లు చేయడంలో తమవంతు కీలక పాత్రను పోషించి, మహేష్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలను ఎంతో ప్రశాంత వాతావరణంలో,సజావుగా నిర్వహించారు.

**మహేష్ బ్యాంకు డైరెక్టర్లకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన డైరెక్టర్ల పేర్లు- వారు సాధించిన ఓట్లు ఈ విధంగా ఉన్నాయి......**

| | | |
|---|---|---|
| 1. దేవేంద్ర ఝూవర్ (జనరల్ కోటా) | (7204) | సంస్థాపక ప్యానల్..... |
| 2. అమిత్ లడ్డా | (7045) | " " |
| 3.మురళి మనోహర్ పల్లోడ్ | (6787) | " " |
| 4. గోవింద్ రాఠి | (6603) | " " |
| 5. రూపేష్ సోనీ | (6547) | " " |
| 6. దీపక్ కుమార్ బంగ్ | (6441) | " " |
| 7. కైలాష్ నారాయణ్ భాంగ్డియా | (6375) | వ్యవస్థాపక ప్యానల్ |
| 8.వినోద్‌కుమార్ బంగ్ | (6052) | " " |
| 9.పవన్ లోహియా | (5968) | " " |
| 10. కైలాష్ మంత్రి | (5959) | " " |
| 11. మనోజ్ లోయా | (5949) | " " |
| 12. ముకుంద్‌లాల్ బహేతి | (5922) | " " |
| 13. అల్కా ఝూవర్ (మహిళా కోటా) | (6782 ) | " " |
| 14. కవిత తోష్నివాల్ (మహిళా కోటా) | (7404) | " " |

మహేష్ బ్యాంకుకు 15 మంది డైరెక్టర్లు ఉండగా, వాటిలో 12 మంది జనరల్ కోటా కింద,మరో ఇద్దరు మహిళా కోటా కింద,ఒకరు ఎస్సీ కోటాకింద ఒక డైరెక్టర్ పదవి ఉండగా, ఎస్సీ కోటాకింద ఏవరుకూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్‌ను దాఖలు చేయలేదు. దీంతో ఈ ఎన్నికల్లో మొత్తం 14 మంది డైరెక్టర్లకు ఎన్నికలు జరిగాయి. అందులో 13 మంది డైరెక్టర్లంతా సంస్థాపక ప్యానల్‌కింద విజయం సాధించగా, వ్యవస్థాపక ప్యానల్ కింద కేవలం కైలాష్ నారాయణ్ భాంగ్డియా ఒక్కరే ఎన్నికయ్యారు.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

## తెలంగాణ భవన్ అంబేద్కర విగ్రహం ముందు బీసీల ఆత్మ గౌరవ దీక్ష




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ ఓబీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ ల ఆత్మ గౌరవ దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ ఓబీసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశం లలో వెంటనే 42% %దీజ% రిజర్వేషన్ ల బిల్లును ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ 9వ షెడ్యూల్ చేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42%బీసీ రిజర్వేషన్ ల బిల్లు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి అన్ని రాజకీయ పార్టీల మద్దత్తు తో గవర్నర్ గారికి పంపడం జరిగింది కాని ఆమోదం తెలుపకుండా కాలయాపన చేస్తున్నారు, 78 సంవత్సరాల గడిచిన భారత దేశం లో ఇప్పటి వరకు బీసీ లకు రిజర్వేషన్ లు లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. దేశ జనాభాలో 60% ఉన్నపుడు రిజర్వేషన్ లు ఎందుకు లేవని గుర్తు చేశారు ప్రజాస్వామ్యం లో బీసీ కులాల జనాభా దేశంలో ఉన్నపుడు రిజర్వేషన్ లు కూడా విద్య, ఉద్యోగ, రాజకీయలలో కూడా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి కే తెలంగాణ రాష్ట్రం లో బీసీ కులాలకు రిజర్వేషన్ ల కల్పిద్దాం అని కృషి చేస్తుంది మిగతా రాజకీయ పార్టీలు కూడా బిసిలను మోసం చేయకుండా రిజర్వేషన్ ల కోసం ఒత్తిడి చేయాలనీ కోరారు. బీసీ వ్యతిరేకులు హై కోర్టు లో కేసు వేస్తే భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ కేసు ఎంప్లీడ్ కాకుండా మద్దత్తు తెలుపకుండ మోసం చేస్తున్నాయన్నారు. బీసీ కులాల రిజర్వేషన్ ల బిల్లు ను 9వ షెడ్యూల్ లో పెడితే రిజర్వేషన్ లు అమలు అవుతాయని, లేకపోతే పోతే రాజకీయ పార్టీలు బీసీ కూలాలను మోసం చేసి నట్టే అని ఆవేదన వ్యక్తం చేశారు. 42% బీసీ కులాల రిజర్వేషన్ బిల్లు కు మద్దత్తు కోసం జాతీయ స్థాయి లో అన్ని రాజకీయ పార్టిల మద్దత్తు కోరుతూ పార్లమెంట్ సమావేశం లలో ప్రైవేట్ బిల్లు పెట్టె విదంగా ఓయూ బిసి జేఏసీ ఢిల్లీ లో కృషి చేస్తుందని అన్నారు. హైదరాబాద్ లో మళ్ళీ ఓయూ బిసి జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని బీసీ రిజర్వేషన్ లను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓయూ బీసీ జేఏసీ నాయకులు డా :నిజ్జన రమేష్ ముదిరాజ్, డా :దేశ గాని సాంబశివ గౌడ్‌డా. రాస వెంకట్ ముదిరాజ్,డా: బొమ్మ హన్మంత్ రావు, జగన్ ముదిరాజ్, ఈ కార్యక్రమ%శీ%కు మద్దత్తుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంగం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఆళ్ళ రామకృష్ణ, బొల్లం లింగ మూర్తి పటేల్, శ్రీ రాం గౌడ్, సుంకరి పోతు రాజ్ ముదిరాజ్, తోటం సత్యం, బిక్షపతి, పెంట అజయ్, తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## రిహాబిలిటేషన్ కేంద్రాల నిర్వాహకులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. శ్రీవైభవ్ గైక్వాడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డ్రగ్స్‌బారినుంచి యువతను తప్పించేందుకుగాను పలు రిహాబిలిటేషన్ సెంటర్ల నిర్వాహకులతో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. శ్రీ వైభవ్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తన కార్యాలయంలో ప్రత్యేక కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగ్ అంబర్‌పేట్‌లోని విస్‌డమ్ సోసైటీ,మలక్‌పేట్‌లోని న్యూ హోప్ అసోసియేషన్,కూకట్‌పల్లిలోని డేర్ రిహాబిలిటేషన్ సెంటర్,జూబ్లీహిల్స్‌లోని ఆషా డి-అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్,బహదూర్‌గూడలోని వెన్నెల డి-అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్,సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలోని రవి న్యూరో సైచియాట్రి అండ్ డి -ఆడిక్షన్ సెంటర్, సిఖ్ విలేజ్‌లోని డేర్ రిహాబిలిటేషన్ సెంటర్,మల్కాజిగిరిలోని నెస్ట్ రిహాబ్స్ సెంటర్,లివింగ్ సోబర్ రిహాబిలిటేషన్ డ్రగ్ అండ్ అల్కాహాల్ డి-ఆడిక్షన్ సెంటర్,బంజారహిల్స్‌లోని సాబెర్ స్టేప్స్ సెంటర్‌లకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డేనియల్,నార్కొటిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, ఎస్.ఐ. సి. వెంకటరాములు,బి. మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసును ఛేధించిన రెయిన్‌బజార్ పోలీసులు

## హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ప్రాపర్టీ కమీషన్ డబ్బుల పంపిణీలో చోటుచేసుకున్న సంఘటనలో హతుడు షేఖ్ జునైద్ బిన్ మహ్మద్ బర్‌మోస్ (35) హత్య కేసు సంచలనం సృష్టించిన హత్య కేసును స్థానిక పోలీసులు ఛేధించి,ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. నిందితుల అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,సౌత్ జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్‌లు ప్రత్యేకంగా మీర్‌చౌక్ డివిజన్ ఏ.సి.పి.జి. శ్యామ్‌సుందర్‌తోకల్సి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రౌడీలమధ్య ప్రాపర్టీ డీలింగ్ కమీషన్ల పంపకాల విషయంలో చోటుచేసుకున్న సంఘటనలో,రౌడీలమధ్యే విభేధాలు తీవ్ర స్థాయికి చేరి,చివరికి ఓ రౌడీషీటర్ హత్యకు దారితీసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కేసును నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ సీరియస్‌గా తీసుకుని,నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ ఆదేశించడంతో, రెయిన్ బజార్ పోలీసులు తమ ధర్యాప్తును ముమ్మరంచేసి,హత్యకు పాల్పడిన రౌడీషీటర్ ఓమర్ బిన్ హంజా ఆల్ జబ్రీ (35),అలీ బిన్ హంజా ఆల్ జబ్రీ (31),ఫైసల్ బిన్ హబీబ్ మహ్మద్ (23),మమ్మద్ మక్బూల్ అలీ (28), సయ్యద్ ఆస్ఘర్ అలీ (20),మహ్మద్ తాహెర్ (25)ఆరుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి మారణాయుధాలను,ఎలక్ట్రిక్ బైక్,సుజుకి బుర్గ్‌మన్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు, ఈహత్య కేసులో పరారీలోఉన్న మరో ఆరుగురికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ హత్య కేసును ఛేధించడంలో ఇన్‌స్పెక్టర్ సిహెచ్. నేతాజీ,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి,అదనపు ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నయీముద్దీన్,ఎస్.ఐ.లు కె.పవన్‌కుమార్,సిహెచ్. జ్ఞాన ప్రకాష్,జి. లింగరాజుతోపాటు క్రైమ్ టీమ్,రెయిన్‌బజార్ పోలీసులు పాల్గొన్నారు.